# ఇనిషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ (iCET)పై భారత్-యు.ఎస్ సమీక్షా సమావేశం

జూన్ 18, 2024

భారతదేశ జాతీయ భద్రతా సలహాదారు (NSA) శ్రీ అజిత్ దోవల్ మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాల (US) జాతీయ భద్రతా సలహాదారు (APNSA) హిస్ ఎక్సలెన్సీ శ్రీ. జేక్ సల్లివన్ 17 జూన్ 2024న న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఇండియా-U.S. ఇనిషియేటివ్ ఆన్ క్రిటికల్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీ (iCET)పై జరిగిన సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు.  అంతరిక్షం, సెమీకండక్టర్లు, ఆధునిక టెలికమ్యూనికేషన్స్, కృత్రిమ మేధస్సు, క్వాంటమ్, STEM, బయోటెక్నాలజీ, కీలక ఖనిజాలు మరియు క్లీన్ ఎనర్జీతో సహా కీలక సాంకేతిక రంగాలలో వ్యూహాత్మక సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి మరియు విస్తరించడానికి భారతదేశం మరియు యుఎస్ సాధించిన ముఖ్యమైన పురోగతిని వారు సమీక్షించారు. ఈ రంగాలలో రెండు దేశాల మధ్య లోతైన సాంకేతిక సహకారం పరంగా ఇంకా అన్వేషించబడని మరియు ఉపయోగించుకోవలసిన అపారమైన సామర్థ్యాన్ని కూడా వారు గుర్తించారు.

భారతదేశం తరపున సమావేశంలో పాల్గొన్న ఇతరులలో ప్రధాన శాస్త్రీయ సలహాదారు, వ్యూహాత్మక వ్యవహారాల డిప్యూటీ NSA, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కొత్త మరియు పునరుత్పాదక శక్తి, ఫార్మాస్యూటికల్స్, గనులు, అంతరిక్షం మరియు విజ్ఞానం మరియు సాంకేతికత మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, మరియు ఉన్నత విద్య, బయోటెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్ మరియు విదేశాంగ మంత్రిత్వ శాఖల సంయుక్త కార్యదర్శులు ఉన్నారు. US వైపు నుండి సమావేశంలో పాల్గొన్న వారిలో డిప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్, నేషనల్ సైన్స్ ఫౌండేషన్ (NSF) డైరెక్టర్ మరియు US నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ, NASA, NSF మరియు USAID నుండి సీనియర్ ప్రతినిధులు ఉన్నారు. మరింత పరస్పర సహకారం అందించుకునే విధంగా చేయడానికి మరియు వాణిజ్యం, సాంకేతికత మరియు పారిశ్రామిక సహకారంలో అపరిష్కృత అవరోధాలని పరిష్కరించేందుకు గల మార్గం గురించి ఇరుపక్షాలు చర్చించాయి. సమావేశం అనంతరం ఇరుపక్షాల ఉమ్మడి ఫాక్ట్ షీటుని విడుదల చేశాయి. లక్ష్యంగా ఉన్న నిర్దిష్ట రంగాలలో ప్రభుత్వాలు, పరిశ్రమలు మరియు విద్యాసంస్థలలో మెరుగైన సహకారానికి మద్దతు ఇవ్వాలనే వారి సంకల్పాన్ని ఇది ప్రముఖంగా పేర్కొంది, ఆ అనుబంధం ఇక్కడ అందించబడింది.

G2G iCET సమావేశానికి అదనంగా, NSA దోవల్ మరియు APNSA సల్లివన్ 18 జూన్ 2024న భారత పరిశ్రమల సమాఖ్య (CII) ద్వారా పరిశ్రమ రౌండ్‌టేబుల్‌ను సమావేశాన్ని ఏర్పాటు చేశారు, భారత్

మరియు యుఎస్ ప్రైవేట్ రంగ పెట్టుబడులను సమీకరించటానికి మరియు వ్యూహాత్మక సాంకేతిక రంగాలలో భాగస్వామ్యాలను సమీకరించటానికి ప్రయత్నిస్తున్నందున, దీని ద్వారా ఇరు దేశాలకి చెందిన పరిశ్రమ అగ్రగాములు ఒకచోట సమావేశమయ్యారు. US పరిశ్రమ తరపున థాయర్ మహాన్, జనరల్ అటామిక్స్, జే ఏరోస్పేస్, హోల్టెక్, కమిన్స్, ఆల్సిమ్ ఎనర్జీ మరియు యాక్సియమ్ స్పేస్ నుండి ప్రతినిధులు హాజరయ్యారు. 3rdiTech, BHEL, భారత్ ఫోర్జ్, భారతి ఎయిర్‌టెల్, ఝుఝున్‌వాలా ఇండస్ట్రీస్, సెంటమ్ ఎలక్ట్రానిక్స్, L&T, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, టాటా పవర్ మరియు తేజస్ నెట్‌వర్క్‌ల నుండి భారతీయ పరిశ్రమ ప్రముఖులు హాజరయ్యారు. వారి ద్వైపాక్షిక సహకారం, సహకారాన్ని ఎలా పెంపొందించుకోవాలనే విషయంలో వారి లక్ష్యం మరియు తదుపరి సహకారాన్ని అందించడానికి నిర్దిష్ట అవరోధాలని తొలగించడానికి, ప్రభుత్వ సహకారం కీలక పాత్ర పోషించగల నిర్దిష్ట రంగాల పరంగా, ఇప్పటివరకు వారికి ఉన్న అనుభవాలపై పరిశ్రమ అవగాహన కల్పించింది.

**న్యూఢిల్లీ**
**జూన్ 18, 2024**